Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 260 | హైదరాబాద్ | మంగళవారం 04 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల మందిపై.. చైనా నిఘా

చైనా ప్రపంచవ్యాప్తంగా 140 కోట్లకు పైగా ప్రజలపై నిఘా పెట్టినట్లు అమెరికా (ఖూూా)కు చెందిన ఓ పత్రిక సంచలన కథనాన్ని వెలువరించింది. ఆ దేశ నిఘాలోని వారిలో సొంత పౌరులు సహా సందర్శనకు వచ్చిన విదేశీయులు కూడా ఉన్నట్లు తెలిపింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. చైనా తన సొంత ప్రజలపై ఎలా నిఘా పెడుతుందో తెలుసుకోవడానికి జనవరిలో మార్క్ హోఫర్ అనే సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు ఇంటర్నెట్‌లో వెతుకుతుండగా 'డైనమిక్ కంట్రోల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ఓవర్సీస్ పర్సనల్' అనే వెబ్‌సైట్‌లో తన పేరు, ఫొటో, పాస్‌పోర్ట్ సంఖ్య, గతంలో చైనా పర్యటన సమయంలో ఉపయోగించిన మొబైల్ నంబర్ సహా అన్ని వివరాలు కనిపించడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆ వెబ్‌సైట్‌లో ముఖ్యంగా చైనాలోని ఝూంగ్జియాకో నగరానికి వెళ్లిన విదేశీయుల వివరాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వారిలో భారత్, తైవాన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, బ్రిటన్, అమెరికా, ఈజిప్ట్, ఇరాన్, ఇజ్రాయెల్, మొరాకో, పాకిస్థాన్, సూడాన్ ప్రజలు ఉన్నట్లు తెలుస్తోంది. ఝూంగ్జియాకో హెబే

- మిగతా 2వ పేజీలో




## డీల్ కుదుర్చుకోండి.. లేదా లొంగిపోండి: ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని లేదా పూర్తిగా లొంగిపోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ ద్వంద్వ వైఖరిని అవలింబిస్తోందన్నారు. " ఆ దేశ నాయకులు మాతో చర్చలు కావాలని కోరుతున్నారు. కానీ బహిరంగంగా నిరాకరిస్తున్నట్లు చెబుతున్నారు. మరోవైపు హర్మూజ్‌ను తామే నిర్వహిస్తున్నామని చెబుతున్నారు. ఆ జలసంధి పూర్తిగా అమెరికా నియంత్రణలో ఉంది. మేము కోరుకుంటే తప్ప ఇరాన్‌కు ఏదీ చేరదు. ఆ దేశం వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు" అని ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దాడులు ఆపాలని తమ బలగాలను ఆదేశించానని చెప్పిన సంగతి తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరగబోయే అతిపెద్ద దాడికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశానన్న ట్రంప్.. గల్ఫ్‌లోని మిత్రదేశాలైన ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ విజ్ఞప్తి మేరకు తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. ఆయా దేశాల ఉన్నతాధికారులతో మాట్లాడిన తర్వాత ఇరాన్‌తో దౌత్యానికి మరింత అవకాశం

- మిగతా 2వ పేజీలో

# 10% ఓట్లు గల్లంతు!

## గ్రేటర్ పరిధిలోనే ఎక్కువ.. ఇంకా 56 శాతానికే పరిమితం




పార్టీల నిర్లక్ష్యమే కారణమా?

బూత్‌లెవల్ ఏజెంట్లతో సమావేశాలు

అయినా, కనింపించని ఫలితం

ఫ్యామిలీ సర్టిఫికెట్లతో మళ్లీ చేరుస్తారా?

**ఓటర్ల నమోదు ప్రక్రియ గందరగోళంగా తయారైంది. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియ (సర్)తో రాష్ట్రంలో సుమారు 10 శాతం ఓటర్ల పేర్లు గల్లంతయ్యే ప్రమాదం నెలకొంది. 2002 నాటి ఓటర్ల డేటాబేస్, జీహెచ్‌ఎంసీ డోర్ నంబర్లు, ఆధార్ ఆధారిత మ్యాపింగ్ ప్రక్రియలో వ్యత్యాసాల కారణంగా ముసాయిదా జాబితా నుంచి భారీగా పేర్లు తొలగిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో ఈ లోటు స్పష్టంగా కనిపిస్తోంది.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఫారమ్‌ల డిజిటైజేషన్ మందకొడిగా సాగుతుండటం, అసెంబ్లీ నియోజకవర్గాల వ్యాప్తంగా లక్షలాది మందికి బిఎల్వోల ద్వారా నోటీసులు రావడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

### చివరి క్షణంలో..

సర్ పక్రియలో ఎదురవుతన్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చివరి క్షణంలో ఫ్యామిలీ సర్టిఫికెట్లు, వారసత్వ ధ్రువీకరణలను వేగంగా జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. తెలంగాణ ఐటీ, రెవెన్యూ యంత్రాంగం ద్వారా మీ-సేవ కేంద్రాల్లో ఈ సర్టిఫికెట్లను అందుబాటులోకి తెచ్చినప్పటికీ, దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ప్రాసెస్ పూర్తి కాక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అత్యధికంగా ఓట్ల తొలగింపు నోటీసులు రావడం, డిజిటైజేషన్ నమోదు కేవలం 56 శాతానికే పరిమితం కావడం నగర జనాభాను తీవ్ర అయోమయంలోకి నెట్టింది.

### పార్టీలే కారణమా?

సర్ ప్రక్రియను రాష్ట్రంలోని అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగానే తీసుకున్నాయి. ఇందుకోసం ఆయా పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి సహా, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు

- మిగతా 2వ పేజీలో



## రేవంత్ రెడ్డిని సీఎం చేయడమే.. క్రిమినల్‌వేస్ట్

- ఖమ్మం యువకుడు వేణు సూసైడ్ లేఖ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఛార్జ్‌షీట్
- యువతకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చ జరగాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు

హైదరాబాద్, ఆగస్టు 3 : వాస్తవానికి రాష్ట్రంలో 'క్రిమినల్ వేస్ట్' ఎవరైనా ఉంటే 89 కేసులతో ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డేనని, అలాంటి వ్యక్తిని సీఎం చేయడమే కాంగ్రెస్ పార్టీ చేసిన 'క్రిమినల్ వేస్ట్' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో సత్తా చాటుతున్న తెలంగాణ ఇంజనీరింగ్ విద్యార్థులను, లక్షలాది మంది యువ ఇంజినీర్లను అవమానించేలా సీఎం చేసిన వ్యాఖ్యలే

- మిగతా 2వ పేజీలో

## పాలమూరు, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు అత్యున్నత ప్రాధాన్యం

- సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం
- సుప్రీం కోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు బలోపేతం చేయాలి
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 3 : రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే ప్రక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను

- మిగతా 2వ పేజీలో

### జెన్‌జీ దెబ్బ..!


# కీలక నిర్ణయాలకు కేంద్రం నో

డీలిమిటేషన్.. మహిళా రిజర్వేషన్‌పై మీమాంస

ప్రస్తుత సమావేశాల్లో పక్కన పడిన అంశం

ప్రజాందోళనలు జరిగే అవకాశం ఉందని..

సమగ్ర చర్చ జరపాలని నిర్ణయం



**జెన్‌జీ దెబ్బ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి.. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోదీకి గట్టిగానే తగలింది. ఇన్నాళ్లు తిరుగులేని అధికారాన్ని చెలాయించిన మోదీ ఇటీవల జంతర్‌మంతర్ వేదికగా జరిగిన జెన్‌జీ ఉద్యమంతో కీలక నిర్ణయాలు తీసుకునే విషయంలో వెనకడుగు వేస్తున్నారా అంటే తాజా పరిణామాలు అవుననే అంటున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించడం నుంచి మొదలుకొని ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వేదికగా చేసుకుని దేశ రాజకీయాన్ని శాశ్వతంగా మార్చేసే దిశగా అడుగులు వేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ అమల్లో కీలకమైన నిబంధనలు, వన్ నేషన్- వన్ ఎలక్షన్ వంటి కీలక బిల్లులను ఈ సమావేశాల్లోనే ఆమోదింపజేసుకోవాలని కేంద్రం భావించింది. దీనికోసం అవసరమైన రాజకీయ మద్దతును సమకూర్చుకోవడంతో పాటు సంఖ్యాబలాన్ని సరిచూసుకుని రంగం సిద్ధం చేసుకుంది. అయితే, పార్లమెంట్ సమావేశాల ఆరంభంలోనే అనూహ్యంగా తలనెత్తిన జెన్‌జీ ఆందోళనలు, విపక్షాల నిరసనలు కేంద్ర ప్రభుత్వ ముందస్తు లెక్కలను తలకిందులు చేశాయి. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజే వెలుపల విద్యార్థులు నిర్వహించిన నిరసనలపై పోలీసులు తీవ్రస్థాయిలో లాఠీఛార్జ్ చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. పేపర్

- మిగతా 2వ పేజీలో




## సింగరేణికే పీకేఓసీ-2 కోల్ బ్లాక్

- వరుసగా మూడు బొగ్గు బావులు
- సంస్థకు దక్కినందుకు సంతోషకరం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 3 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సమీపంలోని పీకేఓసీ-2 (ప్రకాశం గని ఓపెన్ కాస్ట్) డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు, తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఇటీవలే.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. పీకేవోసీ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని గుర్తు చేశారు. పీకేవోసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించి.. మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా

- మిగతా 2వ పేజీలో

## ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల మందిపై.. చైనా నిఘా

(మొదటి పేజీ తరువాయి)

నార్త్ యూనివర్సిటీలో చేరిన విదేశీ విద్యార్థుల సమాచారం కూడా ఇందులో ఉంది. అయితే వారిలో భారత్, పాక్‌కు చెందిన వారే అధికం కావడం గమనార్హం. ఆ వెబ్‌సైట్‌లో వారి వ్యక్తిగత వివరాలు సహా వారు ఎక్కడెక్కడికి వెళ్తున్నారు, ఏమి చేస్తున్నారనే సమాచారం నమోదై ఉంది. వీరందరినీ చైనా అధికారులు కెమెరాలు (ఝువతీుం), ఫోన్ సిగ్నల్స్ (గ్రాష్ట్రశీఅవ ాఱఅస్త్రఅఖశ్రీం) ద్వారా ట్రాక్ చేస్తున్నారు. వారందరూ స్వదేశాలకు వెళ్లాక కూడా ఈ నిఘా కొనసాగుతుండడం గమనార్హం.

### నేటి నుంచి ఇరాన్-అమెరికా మధ్య చర్చలు

చైనాలోని పోలీస్ విభాగాలకు రోబోటిక్స్, నిఘా పరికరాలను విక్రయించే 'ఆరిజిన్ డైనమిక్' అనే సంస్థకు కూడా ఈ వెబ్‌సైట్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ డేటా అక్కడి పోలీసులకు అందుబాటులో ఉంది. ప్రజలు ఎక్కడికి వెళ్లడానికి ఇష్టపడతారు.. సీటు నెంబరు సహా వారు ఎక్కిన విమానాలు, రైళ్ల వివరాలు ఇందులో అందుబాటులో ఉన్నాయి. 2019లో హాంకాంగ్‌లో భారీ స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు చెలరేగినప్పటి నుంచి అక్కడి ప్రభుత్వం నిఘాను మరింత పెంచింది. దేశ ప్రజల విదేశీ భాగస్వాములపైనా ప్రత్యేక నిఘా ఉంచింది. అయితే, ఈ సైట్‌లోని సమాచారమంతా మే నెలలో అదృశ్యం కావడం గమనార్హం. సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు మార్క్ హోఫర్ అప్పటికే వెబ్‌సైట్‌లోని డేటాను డౌన్‌లోడ్ చేసుకోవడంతో ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కథనాలపై చైనా నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందన రాలేదు.

## డీల్ కుదుర్చుకోండి.. లేదా లొంగిపోండి: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)



ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఒప్పందం ఖరారు కాకపోతే మళ్లీ దాడులకు దిగుతామని హెచ్చరించారు. కాగా, ఇరాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ.. ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేశారు. వాషింగ్టన్‌తో చర్చలు జరపడం లేదని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ఏకైక చర్చలు జలసంధికి అవతలి వైపున ఉన్న ఒమన్‌తో మాత్రమేనని చెప్పారు. అది కూడా హర్మూజ్ గుండా తాత్కాలిక సురక్షిత నౌకాయాన మార్గాన్ని ఏర్పాటు చేయడం వరకేనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## కీలక నిర్ణయాలకు కేంద్రం నో

(మొదటి పేజీ తరువాయి)

లీకేజీలు, పరీక్షల నిర్వహణలో లోపాలపై ఆగ్రహంతో ఉన్న యువత వీధుల్లోకి రావడం, వారికి విపక్షాలు తోడవడంతో ఉభయ సభలు తీవ్ర గందరగోళంలో మునిగిపోయాయి. యువతలో పెల్లుబుకిన ఆగ్రహాన్ని చల్లార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే యాంటీ-లీకేజ్ బిల్లును తీసుకొచ్చి సభలో ఆమోదించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో విద్యార్థుల ఆందోళనలు, జెన్-జీ తీవ్ర నిరసనల వేడి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లులను ప్రవేశపెట్టడం వ్యూహాత్మక పొరపాటు అవుతుందనే ముగింపునకు కేంద్ర పాలకుల వ్యూహకర్తలు వచ్చారు. ఇప్పటికే విద్యార్థి లోకం, యువత నుంచి ఎదురవుతున్న సెగను తట్టుకుంటున్న సమయంలో.. దక్షిణాది రాష్ట్రాలు, విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉండే డీలిమిటేషన్, వన్ నేషన్- వన్ ఎలక్షన్ వంటి వివాదాస్పద బిల్లులను రగిలిస్తే అది దేశవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ప్రజాందోళనలకు దారితీసే ముప్పు ఉందని భావిస్తున్నారు.

### రాజకీయంగా రిస్క్

దేశంలో ఇప్పటికే యువతలో అసంతృప్తి వాతావరణం నెలకొని ఉండటంతో, రాజకీయంగా రిస్క్ తీసుకోవడం సరికాదని కేంద్రం అడుగు వెనక్కి వేసినట్లు సమాచారం. ఒకవైపు జెన్-జీ ఆగ్రహం, మరోవైపు విపక్షాలు పార్లమెంట్‌లో అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణమంగా .. ఈ సమావేశాల్లోనే ప్రతిష్టాత్మక బిల్లులను నెగ్గించుకోవాలనే ఆలోచనను తాత్కాలికంగా పక్కనబెట్టారు. ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తతలను చల్లార్చి, సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యతగా మారింది. వర్షాకాల సమావేశాలు ముగిసిన అనంతరం, దేశంలో పరిస్థితులు పూర్తిగా సద్దుమణిగిన తర్వాత ఒక ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. ఆ ప్రత్యేక సమావేశాల ద్వారానే డీలిమిటేషన్, వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లులపై సమగ్ర చర్చ జరిపి, ఆమోదముద్ర వేయించుకోవాలని భావిస్తున్నారు.

## సింగరేణికే పీకేఓసీ-2 కోల్ బ్లాక్

(మొదటి పేజీ తరువాయి)



ప్రత్యేక కృషి ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. సోమవారం వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని, సింగరేణి సంస్థకు మణుగూరు పీకేవోసీ2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్నాయని, సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని తెలిపారు. దాదాపు 2 వేలకుపైగా ఉద్యోగాలొస్తాయన్నారు. ఇక్కడ దొరికే జీ-8 (మంచి క్వాలిటీ) బొగ్గు కారణంగా.. మొత్తం రూ.43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అవుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు మించి ఆదాయం కూడా లభిస్తుందని తెలిపారు. దీనివల్ల.. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా దక్కడంతోపాటు.. సింగరేణి భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన వనరులు లభిస్తాయని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

### సింగరేణికి ఆర్థిక బలం

సింగరేణి బొగ్గు కంపెనీకి వరుసగా మూడు బొగ్గు బావులు దక్కడం ద్వారా.. దక్షిణ భారతదేశానికి అవసరమైనంత మేర బొగ్గును అందుబాటులోకి తెచ్చి, తెలంగాణ ప్రాంతంలో మరింత పారిశ్రామికాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ కల్పనకు మేలు జరుగుతుందని కిషన్‌రెడ్డి తెలిపారు. సింగరేణి సంస్థకు.. ఆర్థిక బలం పెరిగి, సింగరేణి కార్మికులకు ఉద్యోగ భద్రత మరింతగా పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో.. 3 బొగ్గు గనులు సింగరేణి సాధించడం ఒక శుభపరిణామమన్నారు.

నైని, తాడిచర్ల-2, పీకేవోసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ రావడంతో..

సింగరేణికి 860 మిలియన్ టన్నుల రిజర్వ్ సమకూరుతాయి.

6,500 మందికి జీవనోపాధి లభిస్తుంది.

సగటున 35 ఏళ్లపాటు ఏడాదికి 22 మిలియన్ టన్నుల చొప్పున ఉత్పత్తి చేయవచ్చు.

ఈ 3 బ్లాక్స్ వల్ల సింగరేణికి రూ.1,95,510 కోట్లకు పైగా రెవెన్యూ వస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ.48వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది.

## పాలమూరు, డిండి, గౌరవెల్లి

# ప్రాజెక్టులకు అత్యున్నత ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)



అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల ప్రక్రియకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీ ర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమ తుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులు, న్యాయప రమైన అంశాలు, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొ న్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తాజా తీర్పులో పేర్కొ న్న అంశాలను ప్రస్తావిస్తూ.. గతంలో చట్టబద్ధంగా పర్యావరణ అనుమతులు పొందిన ప్రాజెక్టులకు ఆ రక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే పరిశీలనలో ఉన్న దరఖాస్తులను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. గతంలో తిరస్కరణకు గురైన ప్రతిపాదనలను ప్రాజెక్టులవారీగా సమగ్రంగా పరిశీ లించి, సాంకేతిక, విధానపరమైన లోపాల ను సరిదిద్దిన అనంతరం చట్టపరంగా అవకాశం ఉన్నచోట తిరిగి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

### నిర్వాసితుల హక్కులకు రక్షణ

ప్రాజెక్టు డిజైన్లలో గణనీయమైన మార్పులు చేపట్టే ముందే పర్యావరణ, అటవీ, పునరావాసం, భూసేకరణ, పరిహారం తదితర అంశాలను పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలను ముందుగానే పాటించడం ద్వారా న్యాయపరమైన వివాదాలను నివారించవచ్చని, అదే సమయంలో రైతులు, భూ యజమానులు, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల న్యాయబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎంత ముఖ్యమో, వాటి పరిధిలో భూము లు, జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాలువ తవ్వకాలు, గట్ల తొలగింపు లేదా కోత అవసరాలు, నీటి విడుదల కేంద్రాలు, గ్రామాల మధ్య అనుసంధానం, రహదారి క్రాసింగ్లు, ప్రజల రాకపోకలకు అవసరమైన వంతెనలు తదితర అంశాలన్నింటినీ ఈ తనిఖీల పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అధ్యయనాలు, పర్యావరణ పత్రాలను ఏమాత్రం ఆలస్యం లేకుండా నవీకరించాలని ఆదేశించారు. అనుమతులు వచ్చిన తర్వాత మళ్లీ సన్నాహాల పేరుతో సమయం వృథా కాకూడదని స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల విషయంలోనూ ఇదే స్థాయి అత్యవసరతతో వ్యవహరించాలని సూచించారు.

### ఎన్జీటీ, సుప్రీం కేసులకు వ్యూహం

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ఎన్జీటీ, సుప్రీంకోర్టు కేసుల విషయంలో రాష్ట్ర న్యాయ సలహాదారులు, అదనపు అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో శాఖాధికారులు సన్నిహిత సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి పర్యావరణ కేసును విడివిడిగా సమీక్షించి, నిబంధనల అమలు నివేదికలు, సాంకేతిక రికార్డులు, పర్యావరణ అధ్యయనాలు, కౌంటర్ అఫిడవిట్లను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. పర్యావరణ అనుమతుల సాధన కోసం రాష్ట్ర బృందానికి నాయకత్వం వహిస్తున్న న్యాయవాది శ్రవణ్‌కుమార్ ఈ సందర్భంగా వివిధ కేసుల ప్రస్తుత స్థితి, సుప్రీంకోర్టు తాజా తీర్పు వల్ల ఏర్పడనున్న న్యాయపరమైన పరిణామాలను సమావేశానికి వివరించారు. భూములు, గ్రామాలు, నివాస ప్రాంతాలు, ప్రజా మౌలిక వసతులు, ఇతర ఆస్తులు ఎంతవరకు ముంపునకు లేదా బ్యాక్వాటర్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందో నిర్ధారించేందుకు శాస్త్రీయ అధ్యయనం చేపట్టాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలోపే ఉమ్మడి ఖమ్మం జిల్లాపై బ్యాక్‌వాటర్ ప్రభావం ఎం తవరకు ఉంటుందో తెలంగాణ ప్రభుత్వం స్పష్టంగా అంచనా వేసి, సంబంధిత సంస్థల ముందు ఉంచాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పోలవరం ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావంతో నష్టపోయే భూములు, మౌలిక వసతులు, ఇతర ఆస్తులకు పరిహారం చెల్లించాల్సిన బాధ్యత సంబంధిత కేంద్ర సంస్థలదేనని చెప్పారు.

### అంతర్రాష్ట్ర విభాగాన్ని మరింత బలోపేతం చేయాలి

తెలంగాణ సాగునీటి ప్రయోజనాల పరిరక్షణలో అంతర్రాష్ట్ర విభాగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆ విభాగాన్ని తగిన సాంకేతిక, పర్యావరణ, న్యాయ నిపుణులతో మరింత బలోపేతం చేయాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ హరిత ట్రిబ్యునల్ఎన్జీటీ, సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలు, చట్టబద్ధ సంస్థల ముందు తెలంగాణ వాదనను శాస్త్రీయ ఆధారాలు, సమగ్ర పత్రాలతో బలంగా వినిపించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి చరిత్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అసలు పర్యావరణ అనుమతులు, ఆ తర్వాత ప్రాజెక్టు పరిధిలో చోటుచేసుకున్న మార్పులు, రీడిజైన్, విస్తరణ, ప్రాజెక్టు ప్రాంత మార్పు, పెండింగ్ దరఖాస్తులు, న్యాయస్థానాల్లో కొనసాగుతున్న కేసులు, పాటించాల్సిన నిబంధ నలు, జరిమానాలు ఉంటే వాటి వివరాలు వంటి ప్రతి అంశాన్ని ఒకే సమగ్ర దస్త్రంలో పొందుపరచాలని ఆదేశించారు. పర్యావరణ అనుమతుల సాధనకు మంత్రి దశలవారీ కార్యాచరణను నిర్దేశించారు. నవీకరించిన పర్యావరణ అధ్యయనాలు, నిబంధనల అమలు నివేదికలు, భూ రికార్డులు, న్యాయపరమైన పత్రాలు, ఇతర అవసరమైన ఫైళ్లను 30 రోజుల్లో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ప్రధాన పరిపాలనా ప్రక్రియతోపాటు దరఖాస్తుల తయారీ, పరిశీలన, సమర్పణకు సంబంధించిన దశలను 60 రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. నిర్ణీత గడువుల అమలులో అలసత్వం, నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేదని స్పష్టం చేశారు. పర్యావరణ ప్రభావ అధ్యయనాలు, పునరావాస ప్రణాళికలు, అటవీ అనుమతుల ఫైళ్లు, భూసేకరణ రికార్డులు, న్యాయస్థానాల్లో దాఖలు చేయాల్సిన కౌంటర్ అఫిడవిట్ల తయారీలో ఏ చిన్న లోపం ఉన్నా మొత్తం అనుమతుల ప్రక్రి య ఆలస్యమయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ప్రతి పత్రం సాంకేతికంగా, న్యాయపరంగా లోపరహితంగా ఉండేలా చూడాలని సూచించారు.

## రేవంత్ రెడ్డిని సీఎం చేయడమే..

# క్రిమినల్ వేస్ట్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రె స్ పార్టీ అసలు వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి పంచిన గ్యారెంటీ కార్డులు, 13 డిక్లరేషన్లు ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేయడమే అసలు 'క్రిమినల్ వేస్ట్' అని వ్యాఖ్యానించారు. విద్యార్థులను, యువతను అవమానించే అర్హత రేవంత్ రెడ్డికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన జీవితంలో ఆయన ఎప్పుడైనా ఒక పోటీ పరీక్ష రాశారా? కనీసం ఒక ఉద్యోగ దరఖాస్తు ఫారం నింపారా? చివరకు తన ఎన్నికల అఫిడవిట్‌ను సైతం స్వయంగా నింపగలరా? అని సవాల్ విసిరారు. ప్రతిరోజూ గంటల తరబడి చదువుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్' అన డం అత్యంత అవమానకరమని అన్నారు. ఉద్యోగాల పేరుతో అసెంబ్లీలో పెట్టింది జాబ్ క్యాలెం డర్ కాదని, 'జాబులే లేని క్యాలెండర్' అని ఎద్దేవా చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లా డారు. 21 ఏళ్లకే చట్టసభల్లో ప్రవేశానికి అవకా శం కల్పించాలంటూ మాట్లాడుతున్న ముఖ్యమం త్రి, తెలంగాణ యువతకు యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జెన్-జీకి చెందిన యువకుడిని విద్యాశాఖ మంత్రి గా నియమిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేస్తూ, ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఆ బాధ్యతలను యువకుడికి అప్పగించాలని సవాల్ విసిరారు. 21 ఏళ్ల అంశంపై అసెంబ్లీలో తీ ర్మానం చేసినా అది ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదని, ప్రజల దృష్టి మళ్లించేందుకు చేసే అటెన్షన్ డైవర్షన్ ప్రయత్నం తప్ప మరొకటి కా దని కేటీఆర్ అన్నారు. విద్యాశాఖ మంత్రిగా రే వంత్ రెడ్డి సాధించిన విజయం అంటే 150 మం ది గురుకుల విద్యార్థుల మరణాలా? ఉద్యోగాలు అడిగిన నిరుద్యోగులకు 'ఎండ్రిన్ తాగి చావండి' అనే పరిస్థితి కల్పించడమా? రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 10 వేల కొత్త ఉ ద్యోగాలకే పరిమితం కావడమా? ఏ విషయంలో ఆయన విజయవంతమయ్యారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు.

### వేణు సూసైడ్ నోట్ కాంగ్రెస్‌కు ఛార్జ్‌షీట్

యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం కారణంగానే యువతలో తీవ్ర ఆగ్రహం, నిరాశ పెరుగుతోందని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇం దుకు సీఎం రేవంత్ రెడ్డి, యువత ఓట్లు అడిగిన రాహుల్ గాంధీ బాధ్యత వహించాలని డి మాండ్ చేశారు. ఈ అం శాలన్నింటిని ప్రస్తావిస్తూ తాము ఇప్పటికే రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశామని, తెలంగాణ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయంపై ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని తట్టుకోలేక ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగి గడ్డం వేణు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని, ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్లే తన జీవితంలో ఈ దుస్థితి వచ్చిందని ఆ లేఖ లో స్పష్టంగా పేర్కొన్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పేరుతో కాంగ్రెస్ పార్టీ యువతకు చే సిన వాగ్దానాలు, వాటి అమలులో జరిగిన మోసా న్ని కూడా వేణు తన లేఖలో ప్రస్తావించారని తెలిపారు. యువత ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందవద్దని, డిప్రెషన్‌లోకి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరూ బలవన్మరణాలకు పాల్పడవద్దని కోరారు. రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వం లో యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు వారి భవిష్యత్తుకు అండ గా నిలిచే విధానాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

### 'పెద్ది'పై ప్రభుత్వ వేధింపులు.. ఒత్తిడి

రాష్ట్రంలో నిర్మితమైన ప్రాజెక్టులు, రోడ్లు, భవనాలు, సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంట ర్, రూ.200 కోట్ల జూబ్లీహిల్స్ ప్యాలెస్ వంటి నిర్మాణాలన్నీ ఇంజనీర్ల ప్రతిభ ఫలితమేనని కేటీఆర్ గుర్తు చేశారు. అలాంటి ఇంజనీర్లనే అవమా నించిన రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఇంజనీరింగ్ విద్యార్థులు ఆయనను వదిలిపెట్టరని హెచ్చరించారు. భవనాలు నిర్మించడం మాత్రమే కాదు, తమను అవమానించిన నాయకులకు, పార్టీలకు రాజకీయంగా సమాధి కట్టడం కూడా ఇంజనీరింగ్ విద్యార్థులకు తెలుసని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా యువకుడు గడ్డం వేణు రాసిన సూసైడ్ లేఖ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై దాఖలైన ఒక ఛార్జ్ షీట్ అని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతున్న నేప థ్యంలో కనీసం 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి, యువతకు ఇచ్చిన హామీల అమలు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారి తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అబద్ధాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఎల్లంపల్లి రిజర్వాయర్ నిం డిందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అక్క డి నుంచి మిడ్ మానేరు వరకు నీరు ఎలా వ స్తోందో చెప్పాలని ప్రశ్నించారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా కొందరి వ్యక్తిగత ప్రయోజ నాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంపై రుద్దుతోందని ఆరోపించారు. ప్రైవేట్ కంపెనీ అప్పులను రాష్ట్ర ప్రజలపై మోపే ప్రయత్నం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాయదుర్గం నుం చి ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో విస్తరణకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించే దశకు తీసుకెళ్తే, వాటిని రద్దు చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డేనని విమర్శించారు. దేశంలోని అనేక చిన్న పట్టణాలకు మెట్రో లను మంజూరు చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం తెలంగాణ మెట్రో విస్తరణకు మాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడం కూడా అన్యాయమేనన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించారు. నర్సంపేటలో వ్యాపారులను సుదర్శన్ రెడ్డి పేరు చెప్పా లని పోలీసులు వేధించిన ఘటన వాస్తవమేనని చెప్పారు.

## ఓట్లు గల్లంతు!

(మొదటి పేజీ తరువాయి)

బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఇతర నేతలు సైతం బూత్‌లెవల్ ఏజెంట్లతో సమావేశమయ్యారు. బీజేపీ నేతలు సైతం తమ ఓట్లు పోకుండా చూసుకునే పనిలో పడ్డారు. సర్‌లో ఒక్క ఓటు కూడా మిస్ కావొద్దని అన్ని పార్టీలు దిశానిర్దేశం చేశాయి. కానీ, ఓటర్ల ఓట్లను సక్రమంగా నమోదయ్యేలా చూడటంలో పర్యవేక్షణ లోపించిందని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా అలర్ట్‌గా ఉండాలని ఏ ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా పోకుండా కాపాడుకోవాలని ఆదేశించారు. కానీ, క్షేత్రస్థాయిలో అందుకు తగిన విధంగా జరగలేదని సమాచారం.

### గడువు పొడగింపు..

రాష్ట్రంలో నెలకొన్న ఈ ప్రత్యేక పరిస్థితులు, హైదరాబాద్ నగరంలో నత్తనడకన సాగుతున్న ప్రాసెస్, క్షేత్రస్థాయి ఫిర్యాదులతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. తెలంగాణలో సర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సేకరణ డెడ్‌లైన్‌ను ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రత్యేక షెడ్యూల్‌ను సవరించింది. కేంద్ర సీఈవో కార్యదర్శి నవీన్ కుమార్ స్వయంగా హైదరాబాద్ వచ్చి డోర్-టు-డోర్ సర్వేను, నియోజకవర్గాల వారీ డేటాను రీ-వెరిఫై చేయాల్సిందిగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఈ ఓటర్ల డేటా సమరం తెలంగాణ రాజకీయంలో కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య సరికొత్త వేడిని రగిల్చింది. ప్రభుత్వం అందిస్తున్న ఫ్యామిలీ సర్టిఫికెట్ల సహాయంతో తొలగించిన ఓటర్లు తమ హక్కును తిరిగి పొందుతారా లేదా ముసాయిదా జాబితా నాటికి భారీ స్థాయిలో ఓట్ల కోత తప్పదా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

## ఈపీఎఫ్ గరిష్ఠ వేతన పరిమితి రూ.25 వేలకు పెంపు?

### కేంద్రం పరిశీలనలో ప్రతిపాదనలు

హైదరాబాద్: ఉద్యోగుల భవిష్య నిధి(ఈపీఎఫ్) గరిష్ఠ వేతన పరిమితి పెరగనుంది. ప్రస్తుతం ఉన్న రూ.15 వేలను రూ.25 వేలుగా ఖరారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జీవన వ్యయం పెరిగినప్పటికీ... దాదాపు 12 ఏళ్లుగా గరిష్ఠ వేతన పరిమితి పెరగలేదు. దీంతో వేతన పరిమితి పెంచాలని కొన్నేళ్లుగా కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై పలు దఫాలుగా చర్చించిన కార్మికశాఖ రూ.25 వేలకు పెంచేందుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిసింది. ఇప్పటికే కొత్త ఈపీఎఫ్-26, ఈపీఎస్-26 పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఈపీఎఫ్‌వో... గరిష్ఠ వేతన పరిమితినీ త్వరలో పెంచేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తోంది. అదే సమయంలో కనీస పింఛను పెంపు ప్రతిపాదన సైతం పరిశీలనలో ఉంది. గరిష్ఠ వేతన పరిమితి పెంచేందుకు ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతించినట్లు సమాచారం.



# ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి..

● ఓపీఎస్ కోసం సీపీఎస్ ఉద్యోగుల ధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 3 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైద్రాబాద్ లో తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆందోళన చేపట్టారు. హైద్రాబాద్,నాంపల్లి,గృహకల్ప లో తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు ఐతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉద్యోగులను విస్మరిస్తుందని ఆరోపించారు.కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అమలు చేస్తాలేరని ప్రశ్నించారు. ప్రభుత్వం మొండివైఖరిని నిరాశిస్తూ.. ఆగస్ట్ 23న హైద్రాబాద్ లో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని,ప్రభుత్వం పై తమ పోరాటం తీవ్రతరం చేస్తామని నరేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కె మల్లేష్, అర్ శివ కుమార్ నాయక్ మరియు కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పు కథనానికి స్పందన నీటి తొట్టికి మళ్లీ కొత్త రూపు

**నిజాంసాగర్, ఆగస్టు 03( ప్రజా తీర్పు ):**




ప్రజాతీర్పు
పాకర పేరుకుపోయిన పశువుల నీటి తొట్టి...

నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లిలో పశువుల నీటి తొట్టి నాచు, పాకురుతో అధ్వానంగా మారిందని ఆదివారం ( ప్రజా తీర్పు )లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి భర్దవాల్ ఇందల్ ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది వెంటనే మురికి నీటిని తొలగించి, తొట్టిని పూర్తిగా శుభ్రం చేశారు. దీంతో పశువులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు.

# రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పాలి: పసుపులేటి వీరబాబు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 3 (ప్రజా తీర్పు)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ, ఇటీవల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అండదండలతో జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే రాజకీయాలు చేయడం టీఆర్ఎస్ నాయకులకు అలవాటైందని విమర్శించారు. టీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలపై పార్టీ నాయకత్వం, ముఖ్యంగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాకు వచ్చిన ప్రతిసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం మాత్రమే కాకుండా, తమ పార్టీకి సంబంధించిన అంశాలపైనా స్పష్టత ఇవ్వాలని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో అంతర్గత వర్గ విభేదాల కారణంగా కొందరు నాయకులే సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మౌనం వీడి ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని పసుపులేటి వీరబాబు కోరారు.

# నర్సింగ్ రావు పల్లిలో గడ్డి మందు పిచికారి

**నిజాంసాగర్ /ఆగస్టు 03( ప్రజా తీర్పు ):**



మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులలో భాగంగా కలుపు మొక్కలకు గడ్డి మందు పిచికారి చేసినట్టు సర్పంచ్ అంజలి దేవి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ వార్డుల డ్రైనేజీ, బహిరంగ ప్రదేశాలలో ఏపుగా పెరిగిన కలుపు మొక్కలతో నీటి నిల్వలు ఏర్పాడి అందులో ఈగలు, దోమలు స్థిర నివాసం వల్ల గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని వాటి నివారణకు గడ్డి మందు పిచికారి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుర్మా మల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి భర్దవాల్ ఇందల్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్ట్ 3**




ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 60 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బ్రాహ్మ కుమరీస్ వారి ఆధ్వర్యంలో 10 కోట్ల మంది వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ వారి తల్లిపాల వారోత్సవాల పోస్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వారి తెలంగాణ జలసిరి (ఎల్ నినో ప్రభావం – వర్ష బాగా పరిస్థితులను ఎదుర్కొందాం ) పోస్టర్ లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రద్దయిన బస్సు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలి

**కోరుట్ల ఆగస్టు 3 (ప్రజాతీర్పు)**

కోరుట్ల ఆర్టీసీ డిపో పరిధిలో గతంలో రద్దు చేసిన గ్రామీణ బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని పైడిమడుగు, మాదాపూర్, జోగిన్‌పల్లి గ్రామాల ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం బీజేపీ పైడిమడుగు శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థులు కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.కోరుట్ల నుంచి ఖానాపూర్, దావన్‌పల్లి, బోర్నపల్లి, ఇటిక్యాల్, కొత్తపేట, ఆలూర్, వీరపూర్, జగన్నాథ్‌పూర్ తదితర గ్రామాలకు గతంలో నడిచిన బస్సులను పునరుద్ధరించాలని కోరారు. అలాగే కోరుట్ల--కడం, కోరుట్ల--ఖానాపూర్, కోరుట్ల--వేములవాడ, కోరుట్ల--హైదరాబాద్, కోరుట్ల--జగిత్యాల మార్గాల్లో అదనపు సర్వీసులు నడపాలని విజ్ఞప్తి చేశారు.బస్సులు గ్రామాల్లోని నిర్దేశిత బస్టాప్‌ల వద్ద ఆపడం లేదని, అతివేగంగా నడుపుతున్నారని గ్రామస్థులు డీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణికుల భద్రత కోసం గ్రామాల మీదుగా బస్సులను పరిమిత వేగంతో నడిపి, బస్టాప్‌ల వద్ద తప్పనిసరిగా ఆపాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో పైడిమడుగు సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉపసర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్, వార్డు సభ్యుడు ఆకువతిని నిరంజన్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# చర్మకారుల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ముందు ధర్నా

● నాలుగు ప్రధాన డిమాండ్ల సాధనకు అధికారులకు వినతిపత్రం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 3 (ప్రజా తీర్పు)**

జిల్లాలో చర్మకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయం ముందు చర్మకారులు శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు తమ నాలుగు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలో సుమారు 500 చర్మకారుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1983లో నిర్మించిన చర్మకారుల కాంప్లెక్స్ ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని, దానిని పునరుద్ధరించి చర్మకారులకు అప్పగించాలని కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా చర్మకారుల అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు చేయాలని, ప్రతి అర్హ కుటుంబానికి నెలకు రూ.4,000 ఆర్థిక భృతి అందించాలని డిమాండ్ చేశారు. చర్మకారుల సమస్యలను వెంటనే పరిష్కరించి తమ డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు చర్మకారుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# మల్కాజ్‌గిరిలో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**(వినోద్ , ప్రజా తీర్పు,మల్కాజ్‌గిరి) ఆగష్టు 03**

మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బోనాల పండుగ ఉత్సవాల నిర్వహణకై ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను సోమవారం ఆనంద్ బాగ్ లోని క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన తెలంగాణ పండుగలను ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: ప్రముఖ నాయకులు: మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, ఎస్.ఆర్. ప్రసాద్, పిట్టల శ్రీనివాస్.?డివిజన్ అధ్యక్షులు: జీడీ సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, సత్యమూర్తి, యూసుఫ్ భాయ్, పిట్టల నాగరాజు.శ్రీకాంత్ ముదిరాజ్, ?ఇతర నాయకులు, ప్రతినిధులు: కపిల్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, బ్రహ్మయ్య, కన్నె మల్ల నాగరాజు, సుమలత, పుష్పలత, ఆశా, లక్ష్మి, ఫరీద్, సయ్యద్ మబ్బు, షకీల్, సందీప్ గౌడ్, శంకర్, రామచందర్, పార్థసారథి, వెంకన్న, సిరిగిరీ రాజు పాల్గొన్నారు.



# బీహార్‌లో బీజేపీ కంచుకోట బద్దలు.. 3 దశాబ్దాలుగా ఓటమెరుగని చోట ఘోర పరాజయం

బీహార్‌లో బీజేపీ కంచుకోట బద్దలైంది. బాంకీపుర్ అసెంబ్లీ ఉపఎన్నికలో జన్ సురాజ్ వ్యవస్థాపకుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చరిత్ర సృష్టించారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను 19,324 ఓట్ల తేడాతో ఓడించి తన పార్టీకి ఆయన తొలి ఎన్నికల విజయాన్ని అందించారు. బీహార్‌లో 30 ఏండ్లకు పైగా కమలం పార్టీ కంచుకోటగా నిలిచిన బాంకీపుర్ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుని తన మొదటి ఎన్నికలోనే బీజేపీకి ఊహించని ఘోర పరాజయాన్ని ఆయన చవిచూపించారు. ప్రశాంత్ కిశోర్‌కు 64,151 ఓట్లు రాగా సిన్హాకు 44,827 ఓట్లు లభించాయి. ఆర్‌జేడీ అభ్యర్థి రేఖా గుప్తా 14,273 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. తొలి రౌండ్ ఓట్ల లెక్కింపు నుంచే ప్రశాంత్ కిశోర్ ఆధిక్యతను కనబరుస్తూ వచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం, తదనంతరం ఏప్రిల్‌లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికవ్వడంతో బాంకీపుర్ బీజేపీ ఎమ్మెల్యే పదవికి నితిన్ నబిన్ రాజీనామా చేయాల్సి రావడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. 1995 నుంచి నబిన్ తండ్రి దివంగత నవీన్ కిశోర్ సిన్హా, ఆ తర్వాత స్వయంగా నితిన్ నబిన్ బాంకీపుర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. తద్వారా ఈ స్థానాన్ని బీజేపీకి ఒక కంచు కోటగా మార్చారు. నితిన్ నబిన్, బీహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి, దాదాపు 40 మంది కేంద్ర, రాష్ట్ర నాయకులతోసహా అధికార ఎన్‌డీయే కూటమి తన సర్వశక్తులను ఒడ్డినప్పటికీ ఘోర పరాజయాన్ని చవిచూడక తప్పలేదు.

# రైతుల జోలికెళ్తే ఖబడ్దార్

● దున్నపోతులా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే వినోద్

● అటవీ అధికారులకు బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి హెచ్చరిక

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 3**



గత అనేక సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకొని వారిని వేధిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తు ఆక్రమించుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ దున్నపోతు మీద వర్షం పడ్డా చలనం లేకుండా వ్యవహరిస్తున్నారని, అటవీశాఖ అధికారులు రైతుల భూములు కబ్జా చేస్తే ప్రతి దాడులు చేయడానికి కూడా వెనుకాడరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి హెచ్చరించారు. సోమవారం మంచిర్యాల జిల్లావేమనపల్లి మండలం బుయ్యారం శివారులోని రైతుల భూములను బిజెపి మండల అధ్యక్షుడు రవికుమార్, బిజెపి నాయకులు పులగం తిరుపతి, కేశవరెడ్డి, గోవర్ధన్, లావణ్య, శ్రావణ్ కుమార్, నర్సింగ్ తదితరులతో కలిసి పరిశీలించారు. గత యాభై ఏళ్లుగా అనేక మంది రైతులు సాగు చేస్తున్న భూములను అటవీ శాఖ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని వారికి ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం పట్టాలు కూడా మంజూరు చేసిందని తెలిపారు. అప్పటి నుండి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. కానీ అటవీశాఖ అధికారులు ఇటీవల జోక్యం చేసుకొని రైతుల పై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చేలల్లో వెళ్లకుండా సాగు చేయ కుండా అడ్డుకుంటున్నారని అన్నారు. దీనివల్ల పేద రైతులు కష్టాలు పడుతున్నారని అన్నారు. వారికి అన్ని హక్కులున్నా అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం శోచనీయం అన్నారు. అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించారు. అటవీశాఖ కార్యాలయాని బాధిత రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ రోజు రైతులతో కలిసి వారి భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కల సత్యనారాయణ, ముడిమడుగుల శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా నిబద్ధతతో ముందుకు వెళ్ళండి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 3**



జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సభ్యులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాకుండా, పోలీసు అధికారుల సంక్షేమం, పరస్పర సహకారం, వృత్తిపరమైన అభివృద్ధి, సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేసే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బంది, అధికారులు ఎదుర్కొనే సమస్యలను బాధ్యతాయుతంగా గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా అసోసియేషన్ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని, పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని తెలిపారు.

**జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం:**

- అధ్యక్షుడు: జీవన్ రాజ్ (కానిస్టేబుల్)
- ఉపాధ్యక్షులు: ఆరిఫ్ అలీ ఖాన్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), శ్రీకాంత్(ఎస్.ఐ.)
- కార్యదర్శి: కిరణ్ కుమార్ (రిజర్వ్ ఇన్స్పెక్టర్)
- జాయింట్ సెక్రటరీ: కేశవేని సత్యనారాయణ (కానిస్టేబుల్)
- ఆర్గనైజింగ్ సెక్రటరీ: పి. మల్లేశం (కానిస్టేబుల్)
- (ట్రెజరర్): మాటి రమేష్ (కానిస్టేబుల్)

**యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు:**

- అనుగుల మహేష్ (కానిస్టేబుల్)
- ఎ. రాజేశ్వర్ (కానిస్టేబుల్)
- కొలగాని జలపతి (కానిస్టేబుల్)
- డి. సౌందర్య ( హెడ్ కానిస్టేబుల్)
- కొలుగాని మల్లేశం (కానిస్టేబుల్)
- గోశెట్టి విద్యానాథ్ (కానిస్టేబుల్)

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ చేతన్ నితిన్ ఐపిఎస్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు జీవన్, ఉపాధ్యక్షులు ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీకాంత్, కార్యదర్శి కిరణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాశీప్ నిర్వహించినబంజేరుపల్లి సర్పంచ్ , నెక్కొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్

**నెక్కొండ, ఆగస్టు 03, ప్రజా తీర్పు ప్రతినిధి:**

బంజరపల్లి గ్రామంలో వర్షాకాల లో సీజనల్ వ్యాధులను ప్రబలకుండా గ్రామంలో సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించడంజరిగింది.మెడికల్ సూపర్వైజర్ మరియు మెడికల్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్ సహకారంతో క్యాంప్ విజయవంతంగానిర్వహించడంజరిగింది.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు వార్డు మెంబర్ మహేశ్వరి సెక్రెటరీ బీరు రాధిక బోడ భాస్కర్ నాయక్ మరియు గ్రామ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## నెక్కొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి విగ్రహ ప్రతిష్ఠాపనకు అనుమతి కోరుతూ వినతి

**నెక్కొండ, ఆగస్టు 03, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నెక్కొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద కి వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడుసంగనిసూరయ్య, స్టేట్ మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, జిల్లా కో–ఆప్షన్ మాజీ సభ్యులు అబ్దుల్ నబీ, సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, సిరిపోతుల సురేష్, వడ్డే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూఐడిఎఫ్ 10 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చైర్పర్సన్ దావ స్వాతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 3**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ 4వ వార్డులో యూఐడీఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన బెల్లంపల్లి మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి–రమేష్ బాబు.. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ ఈట కమల, నాయకులు అస్మా షేక్, డికొండ రాజలింగం, నీలి కృష్ణ, పీక లక్ష్మణ్, 4వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ పంగ భరత్, ఆసిఫ్, యూనస్, మున్సిపల్ డీఈ సుమతి, ఏఈ నికిల్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో లక్ష కోట్ల ప్రజాధనం వృథా



**రామడుగు, ఆగస్టు 3 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయిందని కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆరోపించారు. రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారులోని గాయత్రి పంప్ హౌస్ వద్ద సోమవారం చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం విడుదలవుతున్న నీరు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచేనని, దానిని కాళేశ్వరం ప్రాజెక్టు నీరుగా ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అనంతరం వేద పండితులతో ఆ ప్రాంతంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. జవ్వాజి హరీష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో గోదావరి నదిపై శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులను నిర్మించి తెలంగాణను సస్యశ్యామలం చేశామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేసి లక్ష కోట్ల రూపాయలను వృథా చేసిందని, ప్రస్తుతం ఆ ప్రాజెక్టు భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదికలో కూడా ప్రాజెక్టు భద్రతపై ఆందోళన వ్యక్తమైనట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా రాష్ట్ర ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎన్ని విష ప్రచారాలు చేసినా ఈసారి నియోజకవర్గంలో ఆయనకు డిపాజిట్ కూడా దక్కదని ఎద్దేవా చేశారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోల రమేష్, బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్ప శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, బతిని శ్రీనివాస్ గౌడ్, నాగభూషణ్ రెడ్డి, సువిన్ యాదవ్, ఉప్పని అంజన్న ప్రసాద్, ఆరు మండలాల మార్కెట్ కమిటీ, సింగిల్ విండో పాలకవర్గాల ప్రతినిధులు, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అథ్లెటిక్ పోటీల్లో గీతాంజలి విద్యార్థుల ఘనవిజయం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 3 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు ప్రతి సంవత్సరం జిల్లా స్థాయిలో వివిధ విభాగాలలో అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలలో పాల్గొన్న గీతాంజలి విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొని బహుమతులు సాధించారు అండర్ 6,8,10 ఇయర్స్ విభాగాలలో పాల్గొన్న కె.రోహిణి డి సాన్విత, పి. సవార్ష్ వి. లోకేష్ ఎం. మన్విత ఎం అభినందన్ లకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు లభించాయి. ఈ సందర్భంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వారు నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ లో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను చూసి ఆయన ఆశ్చర్యపోయారన్నారు చిన్న పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను అభినందించారు నేడు ప్రపంచవ్యాప్తంగా అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్న భారతీయులు చిన్ననాటి నుండే సాధన మొదలుపెట్టి దానిలో విశేషమైన కృషిచేసి పథకాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.మీరు కూడా చదువుతోపాటు ఆటలకు సమున్నత స్థానం కల్పించి మీ భవిష్యత్తును సుగమం చేసుకుంటారని మీరు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి మన దేశ కీర్తిని ఇనుమడింప చేయడంలో భాగం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో కీలక పాత్ర పోషించి వారి విజయానికి ఎంతో కృషిచేసి విద్యార్థులకు ఎంతో శ్రమ, క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఓ.మహేష్ ని ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా అభినందించారు.

## బాధలో తోడైన జనతా ట్రస్ట్ గోగుల. ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 3 ప్రజా తీర్పు**



నర్సంపేట నియోజకవర్గం, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామా యువకుడు అనుముల రాజుకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు రాజుకుమార్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జనతా ట్రస్ట్ చైర్మన్ లిడాక్టర్ గోగుల ప్రతాప్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇస్తూ జనతా ట్రస్ట్ సభ్యులు లిరూ. 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధలో ఉన్న ప్రతి కుటుంబానికి జనతా ట్రస్ట్ తోడుగా ఉంటుందన్నారు.



## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

- గుల్లకోట సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 03:**

బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఎండపల్లి మండలం గుల్లకోట సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గుల్లకోట రైతు వేదిక లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ తల్లి పాలలో అనేక పోషకాలు, విటమిన్స్ ఉంటాయని, ఆరు నెలల వరకు ఖచ్చింతంగా తల్లి పాలు త్రాగించాలి, సెరిలాక్ వద్దు బాలామృతం ముద్దు అని అంగన్ వాడి కేంద్రాల్లోని బాలామృతం తో పాటు వారు అందించే పోషక ఆహార పదార్థాలను తల్లులతోపాటు పిల్లలకు పట్టించాలని సూచించారు. ప్రతి ఒక్కరు మాత శిశివు ఆసుపత్రి లోనే వైద్యం తీసుకోవాలని, మెడిసిన్ కంటే ఇంట్లోనే మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ డి.కృపాకర్, సీడీపీఓ వాణిశ్రీ, సూపర్ వైజర్ ఆండాలు, ఉప సర్పంచ్ అరిగేల జయ–రవి, గ్రామ కార్యదర్శి నవీన్,ఐసీడీఎస్ మెంబెర్స్, డా,రక్షిత, అంగన్ వాడి టీచర్లు,ఆయాలు,ఆశా వర్కర్లు,బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దూల యశోద ముదిరాజ్ కు బీసీ సంఘం నాయకుల నివాళులు

- పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 3 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకుడు దూల రాజేందర్ ముదిరాజ్ తల్లి దూల యశోద గుండె పోటుతో ఆదివారం మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి సోమవారం యశోద పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల యూత్ అధ్యక్షుడు బండారి ఉదయ్ కుమార్, నర్సంపేట మండల నాయకులు చెల్పూరి బిక్షపతి, దుగ్గొండి మండల నాయకులు ఎలకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన మోకు దెబ్బ జాతీయ కమిటీ నాయకులు

- ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలి
- అనంతుల రమేష్ గౌడ్స్టే. ట్ వర్కింగ్ ప్రెసిడెంట్
- గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ)

**నర్సంపేట టౌన్ ఆగస్టు 3 ప్రజా తీర్పు**



హైదరాబాద్ ట్యాంక్‌బండ్ పై అమర జ్యోతి సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న దళిత––బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ పనులను ఈరోజు గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జాతీయ కమిటీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కదిరె ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వానికి మోకు దెబ్బ జాతీయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో, గౌడ కులస్తులు కు ఇచ్చిన మిగిలిన హామీలను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 18 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నాటికి జనగామ జిల్లాను “సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లా”గా అధికారికంగా ప్రకటించాలి. ఏజెన్సీ ప్రాంత గీత కార్మికుల టి సి ఎస్ టి ఎఫ్ టి లైసెన్సులను వెంటనే పునరుద్ధరించాలి. తాటి చెట్లపై నుంచి పడి మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, బీమా, పెన్షన్ అమలు చేయాలి. ప్రభుత్వ బ్రాందీ దుకాణాల్లో 50% లైసెన్సులను గౌడ సమాజానికి కేటాయించాలి. గీత కార్మికులకు మోపెడ్లు, ఆధునిక రక్షణ కిట్లు, భద్రతా పరికరాలు ఉచితంగా అందించాలి. జి.ఓ. నెం.560ను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత, ఖర్జూర, గిరక తాటి వనాలను అభివృద్ధి చేయాలి. గీత కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి గౌడ గీత కార్మికుల జీవనోపాధికి శాశ్వత భరోసా కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గౌడ సమాజానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, గౌడ గీత కార్మికుల జీవనోపాధి, ఆత్మగౌరవం, సంక్షేమాన్ని కాపాడాలని మోకు దెబ్బ జాతీయ కమిటీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. “సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం, గౌడ గీత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మోకు దెబ్బ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం అవుతుంది” అని రమేష్ గౌడ్ స్పష్టం చేశారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు.

**నర్సంపేట టౌన్ ఆగస్టు 3 ప్రజా తీర్పు**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గరికపాటి మోహన్ రావు ఈరోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన గరికపాటి మోహన్ రావు , వారి మరణం నర్సంపేట నియోజకవర్గానికి, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలకు తీరని లోటని అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. రాజకీయాలు వేర్వేరు అయినప్పటికీ, ప్రజాసేవే ప్రతి నాయకుడి ప్రధాన ధ్యేయమని పేర్కొన్న ఆయన, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన గరికపాటి మోహన్ రావు , ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆకాంక్షించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణ ప్రతాపరెడ్డి ,ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు ,బిజెపి నియోజకవర్గ నాయకులు పుల్లారావు ,మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ , నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ మండల అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనిషి గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంక దువ్వ రంజిత్, యువ మోర్చా నాయకులు, మండల పార్టీ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## జగ్య తండాలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక

- కురవి మాజీ జెడ్పిటిసి,డిసిసి కార్యదర్శి బాదావత్ రాము నాయక్ సహకారంతో

**కురవి ఆగస్టు 03(ప్రజా తీర్పు విలేఖరి)**



కురవి మండలంలోని జగ్య తండా గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్.రామచంద్రు నాయక్,డిసిసి అధ్యక్షులు డాక్టర్.ఉమా మురళీ నాయక్, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం ఆదేశాల మేరకు కురవి మండలం లోని జగ్య తండా లో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యవర్గ నిర్మాణానికి సీనియర్ నాయకుడు బాదావత్ రాము నాయక్,ఆలయ ధర్మకర్త భూక్య శక్రు నాయక్,మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుక్య బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో జగ్య తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా బాదావత్ చంద్రు నాయక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులు భూక్య సేవ్య నాయక్,బానోతు రాంగోపాల్,బానోతు సురేష్,ప్రధాన కార్యదర్శి బానోతు వీర శేఖర్ నాయక్,సహాయ కార్యదర్శులుగా లూనావత్ పవన్ నాయక్,భూక్య రాజేష్ నాయక్,కోశాధికారి భూక్య రమేష్ నాయక్,కార్యవర్గ సభ్యులు బాదావత్ రామోజీ,బానోతు నరేష్,లూనావత్ హుస్సేన్ నాయక్,లూనావత్ లకుపతి నాయక్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కురవి మండల నాయకులు లూనావత్ జ్యోతి – కరుణాకర్,జగ్య తండా గ్రామ ఉపసర్పంచ్ బాదావత్ రవి నాయక్,వార్డు మెంబర్లు లూనావత్ స్వరూప జితేందర్,బానోతు నరేష్ నాయక్,బాదావత్ పులి పర్సు నాయక్,బానోత్ సుభద్ర – మహేష్ నాయక్,మాజీ ఎంపీటీసీ సునీత – సక్రం నాయక్,భూక్య రమేష్ నాయక్,యూత్ అధ్యక్షులు బానోత్ లచ్చిరాం నాయక్,సీనియర్ నాయకులు బాసు నాయక్,కిషన్ నాయక్, సుధాకర్ నాయక్,బాబు నాయక్,బానోత్ రాములు నాయక్,లూనావత్ ఆక్య నాయక్,బానోతు హుస్సేన్ నాయక్,రమేష్ నాయక్,భూక్య శివ నాయక్,లూనావత్ వీరన్న నాయక్,గుగులోతు యాదగిరి నాయక్,శోభన్ నాయక్,బాధావత్ శ్రీరామ్ నాయక్,లూనావత్ జగన్ నాయక్,లూనావత్ గణేష్ నాయక్,భూక్య గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ సిబ్బంది అప్పాల రాజేందర్ కుటుంబాన్ని ఆదుకున్న కురవి మేజర్ గ్రామ పంచాయతీ.

- కుమారుల పై లక్ష ఫిక్స్డ్ డిపాజిట్లు చేసిన కురవి సర్పంచ్ బాదావత్ లక్ష్మి – రాజు నాయక్, వార్డు సభ్యులు...

**కురవి ఆగస్టు 03 (ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండల కేంద్రంలో సోమవారం నాడు కురవి మేజర్ గ్రామ సర్పంచ్ బాధావత్ లక్ష్మి – రాజ్ నాయక్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగినది.ఇట్టి సభలో డ్రైనేజీ,రోడ్ల మరమ్మత్తుల గురించి చర్చించిన అనంతరం ఇటీవల కాలంలో కురవి గ్రామ పంచాయతీ సిబ్బంది అయినటువంటి అప్పాల రాజేందర్ మరణించగా వారి కుమారులు సాత్విక్,సాయి ప్రణయ్ లకు ఆర్థిక సహాయం ఒక్కరికి యాభై వేల రూపాయలు చొప్పున ఇద్దరికీ లక్ష రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగినది.అప్పాల రాజేందర్ కుటుంబాన్ని గ్రామ పంచాయతీ తరుపున తోచిన సహాయం చేసినందున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాదావత్ లక్ష్మి – రాజు నాయక్,కురవి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్,వార్డు సభ్యులు ఆమెడ మల్లికార్జున్,దైద భద్రయ్య (దళిత రత్న),నద్దునూరి మహేష్,మాజీ ఉపసర్పంచ్ సంగెం.భరత్,మాజీ కో – ఆప్షన్ నెంబర్ బాదె.నాగయ్య,దుడ్డేల వినోద్,కిన్నెర మల్లయ్య,సిపిఐ నాయకులు తురక రమేష్,మేడి. ప్రశాంత్,అనిల్,శ్రీకాంత్,సంపత్, స్థానికులు, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

- ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ఆగస్టు 3**



ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, ఆయా శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ మండలం తొగ్రాయి గ్రామానికి చెందిన ఈదునేరు పద్మ తన భర్త మరణానంతరం కుమారులు, కోడలు తనను పట్టించుకోవడం లేదని, తన భూమిని దౌర్జన్యంగా సాగు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఆర్డీవోకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన పద్మ తన భూమిలో కార్పొరేషన్ బోరింగ్ మంజూరైందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యుత్ మోటారు మంజూరు చేయాలని కోరారు. దీనిపై హార్టికల్చర్ అధికారికి ప్రతిపాదనలు సిద్ధం చేసి సోలార్ పంపుసెట్ ఏర్పాటు విషయాన్ని పరిశీలించాలని సూచించారు. మంథనికి చెందిన ఆకుల సౌమ్య పట్టణంలోని 10వ వార్డు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టును తనకు కేటాయించాలని వినతి అందజేశారు. దీనిపై జిల్లా సంక్షేమ అధికారికి అవకాశం మేరకు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెద్దపల్లి మండలం రంగంపల్లికి చెందిన ఎం. జయశ్రీ తాను బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేశానని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టులో అవకాశం కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బి. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## గీతాంజలి హైస్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

- డప్పు చప్పుళ్ల మధ్య శాంతినగర్‌లో బోనాల ర్యాలీ

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ఆగస్టు 3**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ గీతాంజలి హైస్కూల్‌లో సోమవారం వైభవంగా నిర్వహించారు. మహంకాళి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహంకాళి అమ్మవారు, పోతరాజు వేషధారణలో ఆకట్టుకుని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ రేపాల రజిత, అకాడమిక్ డైరెక్టర్ రేపాల రోహిత్ సతీమణి రేపాల వర్షా, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ల నడుమ పాఠశాల నుంచి శాంతినగర్ హనుమాన్ దేవాలయం వరకు బోనాల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమ అభిమానాన్ని చాటిచెప్పారు. విద్యార్థుల్లో సాంప్రదాయ పండుగలు, ఆచారాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఏడాది ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.



## దేశానికి అన్నం పెట్టె రైతన్నను దివాళ తీయించే బీజేపీ విధానాలపై ప్రతిఘటించాలి

- రైతు సంఘం 9వ మండల మహాసభలో –జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గాల మండల ప్రతినిధి )ఆగస్టు 3**

గార్ల: దేశానికి అన్నం పెట్టె రైతన్నను దివాళ తీయించే బీజేపీ ప్రభుత్వ విధానాలను పోరాటాల ద్వారా ప్రతిఘటిశీచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న అన్నారు.స్థానిక మశీగపతి రావు భవనలో బొబ్బా ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన తెలంగాణ రైతుసంఘం 9వ మండలం మహాసభలో ఆయన మాట్లాడారు. విత్తన చట్టం పేరుతో రైతులకు నష్టం చేసేలా కార్పొరేట్లకు అనుకూలంగా బిల్లు లు చేస్తుందని, వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసేందుకు కార్పొరేట్, బడా సంస్థలకు భూములను కట్టబెడుతుందని మండిపడ్డారు.ముందుగా సంఘం జెండాను సీనియర్ నాయకులు కందునూరి మహేశ్వరరావు ఎగరవేశారు. ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి పాల్గొని సౌహార్ద సందేశం ఇచ్చారు.ఈ మహా సభలో రైతు సంఘశీ మండల కార్యదర్శి గడ్డిపాటి రాజారావు, నాయకులు, రైతు లు పి వీరభద్రం,వి.పి. వెంకటేశ్వర్లు,కె. శ్రీనివాస్,జె. సత్యం,రామయ్య,సి హెచ్. ఎల్లయ్య,కైబాబు, సి హెచ్. బాబు,సమ్మయ్య, మహిళ రైతులు పాల్గొన్నారు



## ఈజీఎస్.. సబ్ ప్లాన్ నిధులతో మల్లారంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం

**మంథని, ఆగస్టు-03 (ప్రజాతీర్పు)**

ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో మంథని మండలంలోని మల్లారం గ్రామంలో ఈజీఎస్ సబ్ ప్లాన్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ పొట్ల లక్ష్మి, ఉప సర్పంచ్ దొరగొల్ల స్వప్న--ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, గ్రామంలోని ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పలు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజలు వర్షాకాలంలో బురద, గుంతల సమస్యల నుంచి ఉపశమనం పొందడంతో పాటు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని వారు వెల్లడించారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఆకాష్, వార్డు సభ్యులు మానెం మనోజ్, పొట్ల సారయ్య, సాట్లపల్లి హరీష్, ఆరెపల్లి సంగీత--నాగరాజు, సోదరి శేఖర్, కాంగ్రెస్ నాయకులు పొట్ల శ్రీకాంత్, గ్రామ ప్రజలు రొడ్డ లింగయ్య, రొడ్డ పోషం, పొట్ల రమేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొని పనుల ప్రారంభాన్ని అభినందించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.



## మల్కాజ్‌గిరిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజ్‌గిరి ప్రతినిధి) ఆగస్టు 3**

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పేకమేడలా మారిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అలాగే వర్షాకాలంలో తీవ్ర ముంపునకు గురవుతున్న మిర్జాల్‌గూడ చిన్మయ మార్గ్ నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక బీజేపీ నాయకులు మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... మల్కాజ్‌గిరి ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ, రహదారులు, నీటి ముంపు సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సునీత యాదవ్, నాయకులు ప్రసన్న, లవ, జీడి బాలచందర్ గౌడ్, ఉడుత నవీన్, నాగరాజు, ధనలక్ష్మి, అంజలి, సోమా శ్రీనివాస్, భరత్ యాదవ్, ధర్మతేజ, గణ, ప్రకాష్, మనోజ్, చందు, కిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మాల సంఘం నూతన కార్యవర్గం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజా తీర్పు, ఎండపల్లి) ఆగస్టు 03:**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని మాల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ ను మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మాల సంఘం కార్యవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కుల సంఘాన్ని ఉన్నతమైన ఆదర్శాలతో ముందుకు తీసుకెళ్లాలని, సమాజ శ్రేయస్సు కోరి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం గౌరవ అధ్యక్షులు మూగల శ్రీనివాస్, అధ్యక్షులు మూగల సతీష్, ఉపాధ్యక్షులు పొనగంటి రాజేందర్, కోశాధికారి మూగల శేఖర్, సభ్యులు లకుమల్ల నారాయణ, పొనగంటి అనిల్ తేజ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట షీ టీమ్స్ భరోసా సెంటర్లపై అవగాహన సదస్సు






- ఇమాంపేట కస్తూరిబా మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 'పోలీస్ అక్క' – షీ టీమ్స్ అవగాహన సదస్సు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 3**

సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమాంపేట కస్తూరిబా మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల లో సోమవారం సూర్యాపేట జిల్లా షీ టీమ్ మరియు భరోసా కేంద్రం బృందం సంయుక్తంగా 'పోలీస్ అక్క' మరియు షీ టీమ్స్ లపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సూర్యాపేట షీ టీమ్ ఎస్ఐ జి. నీలిమ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. బాలికలు, మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీస్ శాఖ అందిస్తున్న సేవలపై ఆమె వివరించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, చిన్న పిల్లలపై జరిగే లైంగిక, మానసిక వేధింపులను అడ్డుకోవడం, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, మంచి స్పర్శ, చెడు స్పర్శల మధ్య తేడాలను గుర్తించాలి, సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి ప్రభావం, సమాజంలో ధైర్యంగా ఎలా ఎదురొదగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా వేధింపులు ఎదురైతే వెంటనే 100 / 112సూర్యాపేట షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712686056 షీ టీమ్స్ మరియు పోలీసులను ఎలా ఆశ్రయించాలో విద్యార్థినులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఎస్ ఓ నారాయణమ్మ గారు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సుమారు 250 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మంథనిలో అభివృద్ధి పనుల పరిశీలన..

- బొక్కలవాగు ఆధునికీకరణకు భూమిపూజ.. కోకాకోలా ఫ్యాక్టరీ స్థల పరిశీలన: మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఆగస్టు-03 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలో కొనసాగుతున్న ప్రభుత్వ మౌలిక వసతుల నిర్మాణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. సమీకృత ఆర్డీఓ కార్యాలయం, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మంథని పట్టణంలోని బొక్కలవాగు చెక్‌డ్యాం ఆధునికీకరణ, కట్టపై సుందరీకరణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. కోకాకోలా కంపెనీ సీఎస్ఆర్ నిధుల కింద రూ.2 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చెక్‌డ్యాంలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, కట్టపై వాక్‌వే, చిన్నారుల పార్క్, పచ్చదనం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మంథని పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ శివారులో ప్రతిపాదిత కోకాకోలా ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సుమారు 250 ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కోకాకోలా సంస్థ ప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన భూమి, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులపై అధికారులు మంత్రికి వివరాలు అందించారు. పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు స్థానిక యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కోకాకోలా ఫ్యాక్టరీ ఏర్పాటుతో పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగానికి మరింత ఊతం లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 3**

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 59 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 10, డిపిఓ 7, డి ఏం అండ్ హెచ్ ఓ 6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 117 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్, డిపిఓ యాదగిరి జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు



# లక్ష్మీపూర్ అంగన్వాడి సెంటర్ లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 03**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గొల్లపెల్లి మండలంలోని లక్ష్మీపూర్ 1,2 అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం తల్లులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్. జి జానకి మాట్లాడుతూ. తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని, అలాగే జననం నుంచి తొలి ఆరు నెలల వరకు ఎలాంటి ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఆషాడ మాసం సందర్భంగా తల్లులకు. పిల్లలకు గోరింటాకు పెట్టారు ఈ కార్యక్రమాల్లో సూపర్ వైజర్. జి జానకి. అంగన్వాడి టీచర్లు స్వప్న. తిరుమల కార్యకర్తలు రాధా. లక్ష్మి. తల్లులకు పిల్లలకు. అవగాహన కల్పించారు.



# భక్తులతో కళకళలాడిన బోడుప్పల్ బంగారు మైసమ్మ ఆలయం..

- ఘనంగా అన్నదాన కార్యక్రమం.
- వందలాది మంది భక్తులకు మహాప్రసాద వితరణ.. సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ కమిటీ.

**బోడుప్పల్, ఆగస్టు 3. ( ప్రజాతీర్పు ప్రతినిధి )**

బోడుప్పల్‌లోని బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో సోమవారం భక్తిశ్రద్ధల మధ్య అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, మహామంగళహారతుల అనంతరం భక్తులకు మహాప్రసాదంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మహాప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం భక్తుల విశేష ఆదరణ పొందింది. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన దాతలు, సేవకులు, భక్తులకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ధార్మిక, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుడి ప్రధాన పూజారి అర్చకులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి

శానబండ సర్పంచ్ గాదం భాస్కర్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు03:**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎలాంటి నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమని, గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఎండపల్లి మండలం శానబండ గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘాల నిధులతో పూర్తిస్థాయిలో గ్రామాభివృద్ధి సాధ్యం కాదని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, కేంద్ర నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేస్తే గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నిలుస్తాయన్నారు. నిధుల కొరత కారణంగా గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పన కూడా కష్టసాధ్యంగా మారిందన్నారు. ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచులుగా గెలిచినప్పటికీ ఆర్థిక వనరుల లేమితో గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టలేక ప్రజల ముందు సర్పంచ్ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన గ్రామస్థాయిలో ఫలించాలంటే పంచాయతీలకు తగిన నిధులు అందించడం అత్యవసరమని పేర్కొన్నారు. పంచాయతీ నిధులే ప్రజాపాలనకు ఆధారమని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం సమగ్రాభివృద్ధి సాధిస్తాయని అన్నారు. పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఆలోచించి నిధులు విడుదల చేయాలని గాదం భాస్కర్ కోరారు.

# టెండర్ లేకుండానే యాడ్ బోర్డులా..?

- హుస్నాబాద్‌లో స్ట్రీట్‌లైట్ పోల్స్‌పై ప్రకటన బోర్డుల ఏర్పాటుపై ఆరోపణలు

**హుస్నాబాద్: ఆగస్ట్03 రవీందర్ ప్రజా తీర్పు**



హుస్నాబాద్ ప్రధాన రహదారిలోని స్ట్రీట్‌లైట్ పోల్స్‌పై ఏర్పాటు చేస్తున్న యాడ్ బోర్డుల (లాలీపాప్ లైటింగ్ బోర్డులు) కేటాయింపులో టెండర్ నిబంధనలు పాటించలేదని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్‌చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో, హైవే డివైడర్ల మధ్య సుందరీకరణతో పాటు ప్రకటన బోర్డుల ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ సమక్షంలో బహిరంగ టెండర్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉండగా, ఎలాంటి టెండర్ నోటిఫికేషన్ ఇవ్వకుండా, పోటీ ప్రక్రియ లేకుండానే కేటాయింపులు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల పాత్రపై కూడా విచారణ జరిపించాలని, టెండర్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేటాయింపులను వెంటనే రద్దు చేయాలని కోరారు. లేకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళనలు, నిరాహార దీక్షలు చేపడతామని కవ్వ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలి

- పారదర్శకంగా, తప్పుల్లేకుండా ప్రక్రియ చేపట్టాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి ఆదేశం
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ఆగస్టు 3**



ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను తక్షణమే పూర్తి చేయడంతో పాటు అన్ని ప్రక్రియలను పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రతి నమోదును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్, మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ, ఏఎస్‌డీ సంబంధిత అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా సరిచేయాలని బీఎల్‌వోలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే వారిని ఒకే కేంద్రం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎన్నికల నిబంధనల ప్రకారం నిష్పాక్షికంగా పరిశీలించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని, సమావేశాల వివరాలు, హాజరు పట్టికలు, ఫొటోగ్రాఫ్‌లను భద్రపరచాలని సూచించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం సవరించిన షెడ్యూల్‌ను కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్న సీఈఓ, ఆగస్టు 10 నాటికి ఇంటింటి ఎన్యూమరేషన్, ధృవీకరణ, ఫారాల డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించి, అక్టోబర్ 15 నాటికి వాటి పరిష్కార ప్రక్రియ పూర్తి చేసి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలి

- క్యాడర్ ప్రత్యేక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 100కు పెంచాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పాఠశాల నిర్వహణపై అధికారులతో సమీక్ష

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ఆగస్టు 3**



జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం క్యాడర్ (జూణ=జు) ప్రత్యేక పాఠశాల నిర్వహణపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం 2025 డిసెంబర్ 1న క్యాడర్ ప్రత్యేక పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం 45 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, త్వరలోనే ఈ సంఖ్యను 100కు పెంచే లక్ష్యంతో గ్రామ, మండల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి అర్హులైన ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి దివ్యాంగుల పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని, ఇంకా పెన్షన్ మంజూరు కాని వారికి వెంటనే మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అవసరమైన సవరణలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు ఒత్తిడి లేని, ఆనందదాయకమైన వాతావరణంలో బోధన అందించాలని, ఆటలు, సృజనాత్మక కార్యక్రమాలు, కార్యాచరణ ఆధారిత అభ్యాసం ద్వారా వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల క్రమబద్ధమైన హాజరుపై ప్రత్యేక దృష్టి సారించి, తల్లిదండ్రులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక అవసరాల పిల్లల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సీడీపీఓ అలేఖ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఆత్లేటిక్ పోటీలకు ఎంపికైన రేపాక విద్యార్థులు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఆగస్టు3**

రేపాక జిల్లా పరిషత్ విద్యార్థులు బి. మణికంఠ, టి. వర్షిత, ఆర్. రాహుల్ రాష్ట్ర స్థాయి ఆత్లేటిక్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జి. రాధారాణి తెలిపారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ఆత్లేటిక్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి ఈ నెల 7న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి ఆత్లేటిక్ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందించారు

## విద్యార్థుల మృతి చాలా బాధాకరం..

- ఇట్టి విషయం పైన పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపైన చర్యలు తీసుకుంటాం..
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటాం

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 03**



జగిత్యాల జిల్లా మల్యాల వడ్డెర కాలని ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న టిఆర్ నగర్ కి చెందిన సుశాంత్ 4వ క్లాస్,మోర్తాడ్ కి చెందిన విష్ణు 5వ తరగతి విద్యార్థులు ఎస్సీ హాస్టల్ లో ఉంటూ వడ్డెర కాలని ప్రభుత్వ పాఠశాల నుంచి బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు... విద్యార్థుల మృతి చాలా బాధాకరమని,ఇట్టి విషయం పైన పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,మృతి చెందిన ఇరువురి విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు,కుటుంబంలో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధానంగా చర్యలు తీసుకుంటామని,వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

## ఆహా ఓటీటీలో దూసుకుపోతున్న లవ్ స్టోరీ..



### మూడు రోజుల్లోనే 50 మిలియన్ వ్యూస్‌తో బ్లాక్ బస్టర్ రెస్పాన్స్..

ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో కొత్త కొత్త కంటెంట్ చిత్రాలు దూసుకుపోతున్నాయి. ముఖ్యంగా యువతను ఆకట్టుకునే ప్రేమకథ చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఓ యూత్ ఫుల్ లవ్ అండ్ ఎమోషనల్ సినిమా సంచలన రికార్డ్స్ క్రియేట్ చేస్తుంది. తాజాగా ఈ మూవీ విడుదలైన మూడు రోజుల్లోనే 50 మిలియన్ మినట్స్ వ్యూస్ అందుకుంది. గత కొన్నాళ్లుగా ఓటీటీలలో వైవిధ్యమైన, హృదయానికి హత్తుకునే కథా చిత్రాలు దూసుకుపోతున్నాయి. మనసులలో నిలిచిపోయే సినిమాలకు డిజిటల్ మూవీ లవర్స్ నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో విడుదలైన లవ్ అండ్ ఎమోషనల్ డ్రామా 'దీవానా' (ణవవఝుఋ)కి మంచి రెస్పాన్స్ వస్తుంది. జూలై 31న అధికారికంగా స్ట్రీమింగ్ కు వచ్చిన ఈ సినిమా ఇప్పటివరకు డిజిటల్ స్పేస్‌లో రికార్డు స్థాయి వ్యూస్‌తో దూసుకుపోతోంది. స్ట్రీమింగ్ ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుని, ఒక సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇదిలా ఉంటే దీవానా సినిమా ఆహాలో క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ గురించి మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ చిత్రం ఆహాలో ఏకంగా 50 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను నమోదు చేసి, 2026 నాటి బిగ్గెస్ట్ సూపర్‌హిట్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. తెలుగు, తమిళ భాషల్లో అందుబాటులో ఉన్న ఈ సినిమాకు రెండు భాషల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో నాయకా నాయికల మధ్య కెమిస్ట్రీ, ఆకట్టుకునే సంభాషణలు, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా నేటితరం ప్రేమకథల్లో ఉండే భావోద్వేగాలను, ఎదురయ్యే సంఘర్షణలను దర్శకుడు ఎంతో సహజంగా, అద్భుతంగా తెరపైకి తీసుకువచ్చారు. ప్రేమలోని మధురానుభూతులను చక్కగా ఆవిష్కరించడంతో యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా ఈ సినిమాకి బాగా కనెక్ట్ అవుతున్నారు.



చీరకట్టులో 'ఇరుముడి' హీరోయిన్ ప్రియా భవానీ శంకర్



## 'కాసుల కళ వేరే అంట.. అవి పూసుకు తిరగాలంటా'.. ఆలోచింపజేసేలా అమీర్ లోగ్ సాంగ్

రమణారెడ్డి సోమ డైరెక్ట్ చేస్తున్న యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ అమీర్ లోగ్ (ఝాఎవవతీ ాశీస్త్ర). ఎంసీ హరి, మనోజ్, శశిధర్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో వేదా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయి యోగి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 21న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ నుంచి విడుదల చేస్తున్న ఒక్కో పాట సెపరేట్ స్టైల్‌లో సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. తాజాగా మేకర్స్ కాసుల కళ అంటూ సాగే లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు.



## రాజీవ్ ఎన్‌క్లేవ్ - గోపాల్ రెడ్డి నగర్ మురుగునీటి పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, కాప్రా, మేడ్చల్ జిల్లా ) ఆగస్టు 3**

కాప్రా డివిజన్ పరిధిలోని రాజీవ్ ఎన్‌క్లేవ్, గోపాల్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో నూతన మురుగునీటి (సీవర్) పైప్‌లైన్ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు సమర్పించిన అంచనాల ప్రకారం రూ.63 లక్షలు, రూ.67 లక్షలతో మొత్తం రూ.1.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీవర్ పైప్‌లైన్ పనులు చేపట్టేందుకు అవసరమైన కంట్రోల్డ్ బ్లాస్టింగ్ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ మల్కాజిగిరి సీపీ సుమతి (ఐ పి ఎస్ )ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే సంబంధిత సీఐతో మాట్లాడి, పనుల నిర్వహణ సమయంలో స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్, భద్రత, ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజల దశాబ్దాలుగా ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ఈ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు చివరి అవకాశం

- ఆగస్టు 11 వరకు రిజిస్ట్రేషన్ కు గడువు

**హుస్నాబాద్ ఆగస్టు 03 రవీందర్ ప్రజాతీర్పు**



ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థుల కోసం స్పెషల్ ఫేజ్ ద్వారా అవకాశం కల్పించబడిందని హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. కాబట్టి విద్యార్థులు ఆగస్టు 6 నుండి 11 వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ పొందాలన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా నడుస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీ ఏ సి బి సి ఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్ సౌకర్యం ఉందన్నారు. ఇప్పటికే వేరే కాలేజీలో చేరిన వారికి మార్చుకునే అవకాశం లేదన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆధార్ కార్డు కు లింకు అయిన మొబైల్ నెంబర్ ద్వారా అధికారిక వెబ్ సైట్ ుశీర్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ను సందర్శించి ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. వెబ్ ఆప్షన్ లలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ హుస్నాబాద్ అని మాత్రమే ఎంచుకోవాలని కోరారు. విద్యార్థులకు సందేహాలు తలెత్తితే హుస్నాబాద్ మినీ స్టేడియం ప్రక్కన ఉన్న డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్వయంగా సంప్రదించాలని చెప్పారు.

## కోరుట్ల ఆర్టిస్టు శంకర్ 'సంత' చిత్రానికి అరుదైన గౌరవం

**కోరుట్ల ఆగస్టు 03 (ప్రజాతీర్పు)**



హైదరాబాద్ మాసబ్ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన వారపు సంతలో 'మనసుకు నచ్చిన అందమైన బతుకు చిత్రం' అంశంపై కోరుట్లకు చెందిన ఆర్టిస్టు ద్యావనపల్లి శంకర్ కాన్వాస్‌పై చిత్రించిన 'సంత' చిత్రం ప్రదర్శనకు ఎంపికైంది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో సినీ సంగీత దర్శకుడు బోలె, జబర్దస్త్ మణి, ఫైన్ ఆర్ట్స్ ప్రొఫెసర్ మల్లేశం చేతుల మీదుగా శంకర్ జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయన చిత్రానికి గుర్తింపు లభించడం పట్ల కోరుట్లకు చెందిన ఆర్టిస్టులు ఎక్కలదేవి శేఖర్, డాక్టర్ భోగ శంకర్, న్యాయవాది చాప కిషోర్ హర్షం వ్యక్తం చేశారు. క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ నిర్వాహకులు అంజి ఆకొండి, కాత్రేని కోన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది ఆర్టిస్టులు హాజరయ్యారు. వీరిలో 50 మంది కళాకారుల చిత్రాలు ప్రదర్శనకు ఎంపిక కాగా, అందులో ద్యావనపల్లి శంకర్ చిత్రించిన 'సంత' చిత్రం చోటు దక్కించుకుంది.



## కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై పేరుకుపోయిన ఇసుకమెట్టలను జెసిబి తో తొలగించిన మున్సిపల్ చైర్ పర్సన్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 3**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు,గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన వర్షాలతో బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ కి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన ఇసుక మేటలు, పేరుకుపోయిన మట్టిని జేసీబీ సహాయంతో తొలగించి చదును చేయించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి-రమేష్ బాబు,మరియు కౌన్సిలర్స్ రహదారిపై ఏర్పడిన ఇసుక మేటలు, పేరుకుపోయిన మట్టి వల్ల ప్రమాదాలు జరగకుండా తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు చింతల వసంత, బేతి శ్రావణ్, నాయకులు నీలి కృష్ణ, పీక లక్ష్మణ్, పాల్గొన్నారు..

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020